# శ్రీ గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు



**హుజూర్‌నగర్,అక్టోబర్16,మనంన్యూస్‌:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో సోమవారం అమ్మవారిని శ్రీ గాయత్రి దేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు పూజలు చేశారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని శ్రీ గాయత్రి దేవిగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ దయనంద్, భక్తులు పాల్గొన్నారు.




# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 17 | అక్టోబర్ | 2023 | పేజీలు:9


# మంత్రి నియంతృత్వ పాలనకు చరమగీతం

- బహుజన బిడ్డలను ఓటు బ్యాంకే తప్ప రాజ్యాధికారం దక్కదు
- నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం పేరా వందల కోట్ల అవినీతి
- జగదీష్‌రెడ్డి తీరుపై సొంత పార్టీలోనే తిరుగబడుతున్నారు: వట్టె జానయ్య
- వేలాది మందితో భారీ ఊరేగింపు వట్టె జిందాబాద్ అంటు మిన్నంటిన నినాదలు
- పోలీసుల వ్యవహరించిన తీరుపై విరుచుకుపడ్డ జానయ్య సతీమణి రేణుక
- రాష్ట్రంలో నీలి విప్లవం రాబోతుంది బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కూమార్





**సూర్యాపేట అక్టోబర్ 16 మనం ప్రతినిధి:** ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ గత 50 రోజులకు పైగా అజ్ఞాతం వీడి సోమవారం సూర్యా పేట జిల్లా కేంద్రానికి **మిగతా 2లో...**

# యాదాద్రి భువనగిరి జిల్లాను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అద్భుతంగా అభివృద్ధి చేశారు

- అధిక మెజారిటీతో భువనగిరిలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది...
- భువనగిరిలో ప్రత్యేక ఐటి హబ్ ఏర్పాటు చేస్తాము...
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ...





**భువనగిరి, అక్టోబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అద్భుతంగా అభివృద్ధి చేశారని, మూడవసారి కూడా ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి కచ్చితంగా గెలుస్తారని ప్రజల ఆదరణ చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ కరువుతో ఉన్న భువనగిరిలో ఇవ్వాళ అద్భుతమైన పంటలు పండిస్తున్నారని, ఈ జిల్లాకు యాదాద్రి భువనగిరి అని లక్ష్మీ నరసింహస్వామి పేరు పెట్టుకున్నామని, ప్రత్యేక **మిగతా 2లో...**

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి: కలెక్టర్



**సూర్యాపేట అక్టోబర్ 16 మనం ప్రతినిధి:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తు ప్రణాళికను రూపోందించుకుని రైతులకు సరైన మౌళిక వసతులను కల్పించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వానకాలం వరి ధాన్యం సేకరణపై అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎఓలు, ఎఈఓలు, మెప్మా, డిఆర్‌డి ఏ, సహకార శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 2023-24 వానకాలం పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 296 విక్రయకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఐకెపిలు 183, పిఎసిఎస్‌లు 113 ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4,15,559 మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతులు పండించినట్లు అంచన వేశారని, ఈ మొత్తం కొనుగోలు చేసేందుకు అధికారులు తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. నేటి నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ప్రారంభోత్సవ కేంద్రాల వద్ద ఏలాంటి బ్యానర్లు,**మిగతా 2లో...**

# రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం: మంత్రి, ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను 50వేల మెజార్టీతో గెలిపించాలి
- అర్వపల్లి యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాస్థనంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, ఎమ్మెల్యే
- తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం
- ఎన్నికల ప్రచార రధాలను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్16(మనం న్యూస్):** రాష్ట్రంలో మూడోవ సారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌లు అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అర్వపల్లికి పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘనంగా **మిగతా 2లో...**

# ఎమ్మెల్యే గొంగిడి సునీత గెలుపు కోసం సైనికుల్లా పని చేద్దాం

- భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు.....
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 (మనం న్యూస్)** బీఆర్ఎస్ పార్టీకి యువత ఆకర్షితులు అవుతున్నారని గత నెల రోజులుగా 8 వేల పైచిలుకు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారని వారిలో 35 శాతం యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గొంగిడి నిలయంలో చాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఈ నాయకులు కార్యకర్తలు సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు ,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టితో అభివృద్ధి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారని ఆలేరులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ ప్రజల మధ్యనే ఉంటున్న గొంగిడి సునీతకు ప్రజలు బ్రహ్మరథం పడతారని అన్నారు. సుమారు 50 వేల పైచిలుకు ఓట్లతో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలవడం ఖాయమని అన్నారు. ప్రజలు కేసీఆర్ వెంటనే ఉన్నారని కెసిఆర్ అంటే నమ్మకం అని ఏ హామీని ఇచ్చిన నిలబెట్టుకోవడం కేసీఆర్ కె దక్కుతుందని**మిగతా 2లో...**

## యాదాద్రి భువనగిరి జిల్లాను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అద్భుతంగా అభివృద్ధి చేశారు

(మొదటి పేజి తరువాయి)

జిల్లాగా ఏర్పాటైన జిల్లా అద్భుతంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అభివృద్ధి చేశారని అన్నారు. ఇక్కడ కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగంగా నిర్మిస్తున్న బస్వపూర్ రిజర్వాయర్ ద్వారా త్వరలోనే నీళ్లు అందిస్తామని, ధరణి ద్వారా రైతుల కష్టాలు పోయాయి అన్నదాతలు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని, కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తాం అంటున్నారని, ధరణి పోతే మళ్ళీ అన్నదాతలు ఆగమై అవినీతి కారులు రాజ్యమేలుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని రానివ్వొద్దని, కాంగ్రెస్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండి ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరంట్ మాయం అవుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి 3 గంటలు కరంట్ ఇస్తాం అంటున్న కాంగ్రెస్ కు షాక్ ఇవ్వాలని, భువనగిరిలో ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తనకు అందిన సర్వే ప్రకారం 50 వేల మెజార్టీతో భువనగిరిలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పొన్నాల అనే నాయకుడు తెలంగాణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ లోకి వచ్చారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి కులం మతం అనే తార తమ్య భేదాలు లేవని, అందరి బాగు కోసం మెనిఫెస్టో విడుదల చేసామని, యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. యాదాద్రిలో భూముల రేట్లు అమాంతం పెరిగాయని, వచ్చే సంవత్సరం నుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన అందరికి సన్న బియ్యం అందిస్తామని, అన్నదాతలకు 24 గంటల కరంట్ వుండాలంటే బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి , మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య , బడుగుల లింగయ్య యాదవ్ , చిలుమూర్తి లింగయ్య , జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి , గొర్ల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మండల , పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం: మంత్రి, ఎమ్మెల్యే

(మొదటి పేజి తరువాయి)

సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో హత్యలు దాడులు ప్రతి దాడులతో దద్దరిల్లిదని నియోజకవర్గ వ్యాప్తంగారక్తపు మరకలు కనిపించేవని కానీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలల్లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫోస్టులో రైతుబంధు, సౌభాగ్యలక్ష్మి, రూ. 400 గ్యాస్ సిలిండర్ లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రకటించారని వీటన్నిటిని రానున్న ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రాగానే అమలు చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకర్గంలో రానున్న ఎన్నికల అనంతరం పారిశ్రామిక అభివృద్ధి చేస్తాం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నాడు రక్తం పారిన నెలల్లో నేడు పారుతున్న గోదావరి జలాలు పారుతున్నాయన్నారు. దేవాలయంలో మంత్రి ఎమ్మెల్యే బీఫాములను దేవుని పాదాల వద్ద ఉంచి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, అయిల్ ఫెడరేషన్ ఛైర్మన్ కంచార్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నియంతృత్వ పాలనకు చరమగీతం

(మొదటి పేజి తరువాయి)

వేలాదిమంది బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ.... బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్‌తో కలిసి స్థానిక ఎస్వీ కళాశాల నుండి పాత బస్టాండ్, పిఎస్ఆర్ సెంటర్, నల్లలాబావి, శంకర్ విలాస్ డప్పుదరువులు, కోలాటా నృత్యాలు, ఊరేగింపుగా విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో వట్టె జానయ్య మాట్లాడుతూ...... పేట నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని, దీనికి చరమగీతం పాడే సమయం అసన్నమైందని, మంత్రికి బహుజన బిడ్డలను ఓటు బ్యాంకు రూపంలోనే తప్ప పదవుల విషయంలో మాత్రం చిన్న చూపు చూస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. గత 9 సంవత్సరాలనుండి జగదీష్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశానని అన్నారు. ఎన్నో సార్లు మంత్రి వైఖరితో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని, తాను మంత్రి దృష్టికి తీసుకువచ్చిన పెడచెవిన పెట్టాడని, సామాన్య ప్రజలు తమ గోడును చెప్పుకుందామంటే అవకాశమే లభించదని, ఎంతో మంది మంత్రి క్యాంపు కార్యాలయం నుండి బాధపడుతూ వెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఇంత జరుగుతున్న మంత్రి తీరు మార్చుకోకుండా కొంతమందినే చూట్టు తిప్పుకోవడంతో సామాన్య ప్రజలు కార్యకర్తలు సొంత పార్టీలోనే చాలామంది ఉద్యమనాయకులు విమర్శిస్తున్నారు... ఇదేంతీరని ప్రశ్నిస్తే తనను ఇబ్బందులకు గురి చేశాడని, అప్పటి నుండే తనపై



కక్ష సాధింపు చర్యలకు దిగి ఒక్క రోజులోనే 72 భూ కుంభకోణం కేసులను పెట్టించి పైశాచిక ఆనందాన్ని పొందాడని, గత 50 రోజులకు పైగా నా ప్రత్యర్థులతో ప్రాణహాని ఉందని అజ్ఞాతంలోకి వెళ్లానే తప్ప కేసులకు బయపడి కాదని తెలిపారు. నాపై హత్య ప్రయత్నం చేసిన వ్యక్తులను పక్కన పెట్టుకుని కేసులు నమోదు చేపిస్తున్నాడని, ఇదంతా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తనను ఎవరిదైన భూమి కబ్జా చేసినట్లు నిరుపిస్తే దేనికైనా సిద్ధమని సవాలు విసిరారు. ఇప్పటికే గులాబి పార్టీలో అలజడి మొదలైందని, ఎ ఒక్క వర్గం కూడా గెలిపించుకునేందుకు సిద్ధంగా లేరన్నారు. ఎన్ని నిర్బంధాలకు గురి చేసిన నియోజకవర్గ బడుగుబలహీన వర్గాల ప్రజల కొసం నిరంతరం కొట్లాడుతానని పేర్కొన్నారు.

**బహుజన బిడ్డగా జానయ్య మీ ముందుకొచ్చాడు ఆశీర్వదించండి: ఆర్ఎస్ ప్రవీణ్**

సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభివృద్ధికొసం బిఎస్పీ పార్టీ నుండి వట్టె జానయ్య యాదవ్ బరిలోకి దిగుతున్నారని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ అన్నారు. రాష్ట్రంలో 52 శాతానికిపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలను ఓట్లు వేయించుకుని పదవులతో అగ్రకులాలు అందలం ఎక్కుతున్నాయని, రాష్ట్రంలో బిఎస్పీ పార్టీతో నీలి విప్లవం రాబోతుందని, బహుజనులు రాజ్యాధికారం దక్కించుకుని తమ వర్గాలను అభివృద్ధి చేసుకునేందుకు నడుం బిగించిన సమయం ఆసన్నమైందని తెలిపారు. పేట నియోజకవర్గంలో కోట్లరూపాయాల అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పుకునే మంత్రి అభివృద్ధి పేరుతో వందల కోట్లను వెనేకేసుకుంది నిజంకాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కేవలం సూర్యాపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి పేరా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని నియంలా వ్యవహరించే మంత్రి జగదీష్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలంటే బిఎస్పీ అభ్యర్థిగా బిసి బిడ్డ వట్టె జానయ్య యాదవ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు.

**పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహించిన వట్టె రేణుక**

వట్టె జానయ్యపై అక్రమ కేసుల పర్వంలో సూర్యాపేట పోలీసులు వ్యవహరించిన తీరుపై 13 వ వార్డు కౌన్సిలర్, వట్టె జానయ్య సతిమణి వట్టె రేణుక విరుచుకుపడ్డారు. గత 50 రోజులుగా తనను, తన కుటుంబాన్ని పోలీసులు అధికారి పార్టీకి తొత్తులుగా మారి తీవ్ర నిర్భందానికి గురి చేశారని ఆవేదనను వ్యక్తం చేశారు. తమ ప్రాంత పరిధిలోని కొందరు పోలీసు అధికారులు తన భర్తతో పాటే నిన్నుకూడా జైల్లో పెడతామని బెదిరింపులకు దిగిన విషయాన్ని గుర్తు చేశారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి: కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

ఫోటోలు పెట్టకూడదని సూచించారు. పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, తూనికలు కొలతలు, వ్యవసాయ శాఖ అధికారులతో వానకాలం వరి ధాన్యం కొనుగోళ్లపై సమర్థవంగా విధులు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలుకు 1,03,88,975 గన్ని బ్యాగులు అవసరం కాగా 61 లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన 42 లక్షల గన్ని బ్యాగులు రావాల్సి ఉందని పేర్కొన్నారు. రైతులు తాము పండించిన పంటను తప్పకుండా నాణ్యత ప్రమాణాలను పాటించేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొంగిడి సునీత గెలుపు కోసం సైనికుల్లా పని చేద్దాం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదని దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుందని ఈ ఘనత సాధించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు సిలివేరు సతీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెనిగారం నగేష్ దేవర్ల కేలండర్ ఎండి జాంగిర్ సఖి వారి చందు చింతకింది శివశంకర్ ఈరగాని పవన్ పాటు సుమారు 50 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మల్ల సిద్ధులు కల నరేష్ గౌడ్ వెంకటేష్ తదితరు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- మున్సిపల్ చైర్మన్ సహా పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక
- నియోజకవర్గ వ్యాప్తంగా మరికొంతమంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం

**హుజూర్‌నగర్,అక్టోబర్16, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులు బీఆర్ఎస్‌ను వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కౌన్సిలర్లు వీర్లపాటి గాయత్రిభాస్కర్, అమరబోయిన సతీష్, గుంజా భవాని, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్‌లు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గత కొన్ని నెలలుగా స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఎంపీ ఉత్తమ్‌కువార్‌రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాశెట్టి అనంతరాములు, పట్టణ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌లు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి ఇంటికి వెళ్ళి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించి పార్టీలో చేరిన వారందరికి కండువ కప్పారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అనుసరిస్తున్న నియంతృత్వ వైఖరి, అవినీతి అక్రమాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని అన్ని మండలాలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కస్తాల





శ్రావన్‌కుమార్, వెలిదండ సరితవీరారెడ్డి, వేముల వరలక్ష్మీ నాగరాజు, కారెంగుల విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు, బొల్లెద్దు ధనమ్మజైలు, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఈడ్పుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, వేముల నాగరాజు, సులోచనశేఖర్, కోలపూడి యోహాన్, మేళ్ళచెర్వు ముక్కంటి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మీనర్సింహరావు, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మేళ్ళచెర్వు/చింతలపాలెం.... చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం సర్పంచ్ దేశినేని రామారావు హైమావతి, రామాపురం మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు బీఆర్ఎస్ పార్టీకి రాజినామ చేసి వారి అనుచరులతో కలిసి సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిజెపి రావాలిః కేంద్ర మంత్రి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 16 మనం న్యూస్ః** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి రావాలని ఐటి, స్కిల్ డెవెలప్‌మెంట్, ఎలక్ట్రానిక్ శాఖ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో ఎంతో మంది ఆత్మబలిధానాలతో ఏర్పాటైన రాష్ట్రంలో నేటికి అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. దేశంలో,



శక్తి కేంద్ర అధ్యక్షులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి

రాష్ట్రంలో ఉన్న కుటుంబ పాలనను తరిమి కొట్టాలంటే బిజెపి తోనే సాధ్యమన్నారు. ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే అభివృద్ధి పనులను చేపట్టిందని, రైతులకు సబ్సిడీ ఎరువులు అందిస్తున్నది ప్రధాని మోడి ప్రభుత్వమేనని, ప్రపంచాన్ని శాసించిన కరోన మహమ్మారిని ఉచిత వ్యాక్సిన్‌తో అడ్డుకున్నామని, ఆయూష్మాన్‌భారత్‌ను రాష్ట్రంలో ఆపి పేదలకు ఆ ఫథకం అందకుండా చేశారని, 9 ఏండ్లలో పేదలు, అభివృద్ధి చెందినదంటే నరేంద్ర మోడీ విధానాలతోనే అని పేర్కొన్నారు. నీళ్లు, నియామకాలు, నిధుల కోసం ఏర్పాటైన రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు ఆవిరై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః** మండల పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో సోమవారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్‌కూమార్ గులాబి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో మూల వెంకన్న, జెట్టి వెంకన్న, వెంకటేశ్వర్లు, వీరన్న, మధుసుధన్‌రెడ్డి, సోమయ్య, మల్లయ్య, చంద్రయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, సురేందర్‌బాబు, డానియల్, పలువురు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## సహజ కాన్పులపై అవగాహన



**తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః** గర్భిణిస్త్రిలు సహజ కాన్పుల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ... ప్రతి రోజు గర్భిణి స్త్రీలు ఉదయం సాయంత్రం వేళ వ్యాయామం చేయాడం వల్ల సహజ కాన్పులు అవుతాయని క్రమం తప్పకుండా ఆసుపత్రులలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చు నాయక్, రామచంద్రు, స్వరూప, విజయ్, రమాదేవి, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గోనారు.

## సిఎం పాల్గోనే సభస్థలిని పరిశీలించిన మంత్రి ఎమ్మెల్యే

**తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః** ఈ నెల 29న పట్టణంలో జరిగే సిఎం కేసిఆర్ బహిరంగ సభ స్థలిని సోమవారం మంత్రి గుంట్లకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కూమార్‌లు సభప్రాంగానాన్ని పరిశీలించారు. వారి వెంట పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, శోభన్‌భాబు, తదితరులు పాల్గోన్నారు.



సభప్రాంగాన్ని పరిశీలిస్తున్న నాయకులు

## ప్రజా ఆశీర్వదా ర్యాలీకి తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



**నడిగుడెం అక్టోబర్ 16 మనం న్యూస్ః** బిఆర్ ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా భీఫామ్ అందుకున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మొదటి సారిగా కోదాడకు విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రం నుండి ఎంపిపి యాతాకుల జ్యోతి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కోదాడ ముఖద్వారం అయిన మునగాల మండలం మాధవరం వద్ద ఆశీర్వాద ర్యాలీ ప్రారంభమవుతుందని అనంతరం కోదాడలో ప్రజా ఆశీర్వాద ర్యాలీ జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలోరావాలని పిలుపునిచ్చారు. తరలివెళ్లిన వారిలో దేవబత్తిని సురేష్, ప్రసాద్, నర్సయ, రాజేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్, రమేష్, చంద్రయ్య, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, నాగేందర్‌రెడ్డి, ఆంజ నేయులు తదితరులు ఉన్నారు.

## బాలికలు జండర్ అవగాహన

**ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 16 మనం న్యూస్ః** మండల కేంద్రంలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల పట్ల సమాజ ం చూస్తున్న వివక్ష, అసమానతలు నిర్మూలించేందుకు సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగావాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో ఆర్డీనేటర్ భాస్కర్ మాట్లాడుతూ.... బాలికల పట్ల చిన్న చూపు చూస్తున్న సమాజం పట్ల ప్రభుత్వం మార్పులు తీసుకురావాలని కోరారు. ఈ అవగాహనలో ఆ ఫౌండేషన్ ఇంచార్జ్ లలిత, సైదులు, అలివేలు, జయలలిత తదితరులు పాల్గోన్నారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన దేవి నవరాత్రులు



**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 16(మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండల శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రారంభమైన దేవి నవరాత్రులు, పూజా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, దేవాలయ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ యాస ఇంద్రా రెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ నాతి రాజు, వార్డు సభ్యులు కోరే మల్లేశం, దుర్గామాత శాశ్వత విగ్రహ దాత అంబోజు రజిత శ్రీనివాస్, నాయకులు, లోడి వెంకటయ్య, పంజాల వెంకన్న, ముద్దసాని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో... ఘనంగా బతుకమ్మ వేడుకలు



**సూర్యాపేట మనం ప్రతినిధి....** సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్. ఆర్యవైశ్య సంఘం తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా బతుకమ్మను.. పేర్చి గౌరమ్మను తయారుచేసి ఆటపాటలతో ప్రత్యేక నృత్యాలు చేశారు బతుకమ్మ సందడి చేశారు ఈ వేడుకల్లో పాటల నృత్యాల్లో పాల్గొని మహిళలకు పోటీలు నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.... మొదటి బహుమతి 10000 రూపాయల విలువగల గ్రైండర్ రెండో బహుమతి..4500 విలువగల మిక్సీ మూడో విజేతకు 3500 రైస్ కుక్కర్.. పోటీలో గెలుపొందిన విజేతలకు అందజేశారు... వేడుకల్లో పాల్గొన్న ప్రతి మహిళకు 200 రూపాయల విలువగల కన్సిలేషన్ బహుమతులను అందజేశారు దీనితోపాటు బతుకమ్మ తయారీకి బంతిపూలను ఉచితంగా పంపిణీ చేశారు... ఈ వేడుకలకు మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత ప్రత్యేకంగా పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీలో గెలుపొందిన మహిళలకు గుంటకండ్ల సునీత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో... జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా శ్రీదేవి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు అనంత రాములు జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ... తో పాటు..మీలా వాసుదేవ్ గుండా శ్రీధర్ తదితర మహిళలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు

– 800కేజీల బెల్లం పట్టివేత

– ఇద్దరువ్యక్తులు అరెస్టు – ఆటో సీజ్



**హుజూర్‌నగర్,అక్టోబర్16,మనంన్యూస్ః** నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల పట్టణానికి చెందిన నాగమళ్ళ అనీల్, షేక్. మౌలానాలకు చెందిన ఆటోలో సారా బెల్లంను తండాలకు తరలిస్తుండగా సోమవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎక్సైజ్ అధికారులు సదరు వ్యక్తులను విచారణ చేయగా 35కాటన్ల బెల్లంను ఆటోలో తరలిస్తున్నామని సదరు వ్యక్తులు ఒప్పుకోగా వాటితో పాటు గోడౌన్‌లో దాచిన 45కాటన్ల బెల్లంను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి, ఎస్ఐలు వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, నాగయ్య, ప్రవీణ్‌రెడ్డి, రఫీ, నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణిలు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీదే అధికారం

- కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి
- కేంద్ర ఐటీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్



**హుజూర్‌నగర్,అక్టోబర్16,మనంన్యూస్:** తెలంగాణరాష్ట్రంలో బీజే పీ దే అధికారమని సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని జీవీపీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ స్థాయి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రా ఇంచార్జ్‌ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ..... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నిక మాన్‌ఫ్యాస్ట్ మోసపురిత హామీలతో కూడి ఉందన్నారు. రైతులను, దళితులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. తెలంగాణ ఉద్యమం వదులుకుని రాష్ట్రం సాధించుకునే వరకు బీజేపీ పాత్ర ఎంతో ఉందన్నారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు శాయశక్తుల పనిచేసి విజయం చేకుర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మధుకర్, యశ్వంత్, పత్తిపాటి విజయ్, వేముల శేఖర్‌రెడ్డి, జిల్లా, మండల పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల నాయకులు



**మునుగోడు అక్టోబర్ 16(మనం న్యూస్)** మునుగోడు మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన దామ శ్రీను(45) హమాలి కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో ఆదివారం రోజున గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మునుగోడు మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. యాదవ సంఘం అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ అన్వర్, సిల్క్ సంఘం చైర్మన్ సింగం గిరి, పందుల సంపత్, పాల్వాయి రా%శీ%రెడ్డి, ఈదా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రగతి సాధ్యం



**చింతపల్లి అక్టోబర్ 15 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి సాధ్యమవుతుందని గొడకొండ్ల 12 వ వార్డు సభ్యులు ఎండీ. రఫీయ ఖలీల్ బెగ్ తెలిపారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామానికి చెందిన పంచాయతీ కారోబార్ మహేష్ కుమారుడి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వేంకటేశ్వరనగర్(మాల్) లో ఆదివారం జరిగిన కార్యక్రమానికి పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

## మృతి దేహానికి పూల మాలలు వేసి, నివాళు లర్పించిన BRS పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్



**మునుగోడు అక్టోబర్ 16(మనం న్యూస్)** మునుగోడు మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు దామ శ్రీను యాదవ్ (43) ఆదివారం రోజున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారాబోయిన రవి ముదిరాజు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ ఎర్రబెల్లి శంకర్ రెడ్డి, బండారు మల్లేష్ కట్కూరి శంకర్, దాము శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

## వన్ గ్రామ్ గోల్డ్ సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్

**చింతపల్లి అక్టోబర్ 15 (మనం న్యూస్):** గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరూ వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని పాత మాల్ గ్రామ సర్పంచి పడకండి కవిత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ (మాల్) లో ఆదివారం వన్ గ్రామ్ గోల్డ్ జ్యువలరీ దుకాణాన్ని ప్రారంభించారు. మార్కెట్ కు చెందిన కృష్ణ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వన్ గ్రామ్ గోల్డ్ దుకాణంలో అన్ని శుభకార్యాలకు ఉపయోగించే బంగారు గొలుసులు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు.

## మల్లయ్య యాదవ్‌కు ఘనస్వాగతం





**కోదాడ,అక్టోబర్ 16మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకొని నియోజకవర్గానికి చేరుకున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు సోమవారం నియోజకవర్గ ముఖద్వారమైన మునగాల మండలం మాధవరం గ్రామం నుండి నియోజకవర్గ ప్రజలచే ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి అభిమానులు కార్యకర్తలు నాయకులు పూలదండలు శాలువాలతో సత్కరిస్తూ స్వాగతించారు. మాధవరం నుండి వందల సంఖ్యలో బైక్లు కార్లతో కోదాడ వరకు జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణానికి చేరుకున్న అనంతరం బొడ్రాయి అమ్మవారి వద్ద సతీమణి ఇందిరతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అభిమానమే ముఖ్యమంత్రి చే రెండవసారి బీఫామ్ అందుకునేలా చేసిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కోదాడ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగోన్నానన్నాను,అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికై కృషి చేశానన్నారు. నియోజకవర్గం ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు రాబోయే ఎన్నికల్లో నా గెలుపు ఖాయమైందన్నారు. మెజారిటీ ఎంత మాత్రమే చూడాలన్నారు. రెండవసారి నన్ను ఎమ్మెల్యేగాను మూడవసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగాను చేయవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కోదాడ నియోజకవర్గంలో రెండవసారి గులాబీ జెండా ఎగరవేసి కేసిఆర్ కి కేటీఆర్ కి బహుమతిగా ఈయడంలో కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- గొల్లపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్



**చింతపల్లి అక్టోబర్ 16(మనం న్యూస్):** ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండలి అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పాల్గొని మప్రతిష్ట యజ్ఞంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో నియోజకవర్గాన్నీ అన్ని రంగాల అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ముత్యాలమ్మ తల్లి కృపాతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్య నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు నట్వ గిరిధర్,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,బిఆర్ఎస్ నాయకులు ,దెంది వెంకట్ రెడ్డి, నక్కనమోని పరమేష్,ఆలంపల్లి వెంకటయ్య,ఈరటి మల్లేష్, కుంభం శ్రీశైలం గౌడ్, కొండూరు శ్రీనివాస్,సిమర్ల శ్రీను యాదవ్, ఆకుతోట నర్సింహ్మా, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనం చేరుకున్న అశోక ధమ్మ యాత్ర



**నాగార్జునసాగర్ అక్టోబర్ 16 మనం న్యూస్:** శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం,దేశ సమైక్యత కోసం కేరళలో ప్రారంభమైన అశోక ధమ్మయాత్ర ఆదివారం సాయంత్రం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం చేరుకుందని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య తెలిపారు. అక్టోబర్ 1 న శబరిమలైలో ప్రారంభమై కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల గుండా తెలంగాణలో ప్రవేశించి బుద్ధవనం చేరుకున్న యాత్ర బృందానికి బుద్ధవనం అధికారులు స్వాగతం పలికారని అన్నారు. బుద్ధవనం ఎక్స్పర్ట్, పురాతత్వ శాస్త్రవేత్త డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి భుద్ధవనం చరిత్ర, ప్రత్యేకతలను వివరించారు. అనంతరం బుద్ధ పాద వందనం స్థూప సందర్శన తర్వాత సమావేశ మందిరం లో జరిగిన సమావేశాలకు జాతీయ ధమ్మయాత్ర కమిటీ బుద్ధిష్ట్ ఫ్రెండ్లీ కౌన్సిల్ భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ శాఖ ప్రతినిధులు, పూజ్య బంతే సారీ పుత్ర పరంధాములు, డాక్టర్ సత్తయ్య, తోకల సంజీవ్ పాల్గొన్నారు. బుద్ధవనం తరపున వీరికి సత్కారం జరిగిందని తరువాత ఇక్కడ నుంచి కర్ణాటక మీదుగా మహారాష్ట్రకు యాత్ర చేరుకుంటుందని మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. బుద్ధవనం విచ్చేసిన బౌద్ధ బృందానికి బుద్ధవనం డిజైన్ ఇన్చార్జి డి.ఆర్ శ్యాంసుందర్ రావు పుష్పగుచ్చాలనిచ్చి స్వాగతించారు.

# సీఎం కేసీఆర్‌ను మూడోసారి ఆశీర్వదించాలి

- బిఆర్ఎస్ మేనిఫెస్టో చాలా అద్భుతంగా ఉంది
- రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం నిరంతరం ఆలోచిస్తున్నారు
- శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

**నల్గొండ-అక్టోబర్ 16(మనం ప్రతినిధి)** ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. నేడు నల్గొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ " ఇప్పటికే సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిన కేసీఆర్ గారు మరో ఐదేళ్లల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు ఐదులక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడా లేదని గుత్తా గుర్తు చేశారు. రైతు బీమాకు సమానంగా కేసీఆర్ బీమా అందించడం సంతోషకరమన్నారు. రైతులపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనంగా మరోసారి రైతుబంధు మొత్తాన్ని పెంచారన్నారు. వచ్చే ఐదేళ్లల్లో రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు 16వేలు చేయబోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా చేయకపోయినా దాన్ని లెక్కచేయకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనన్నారు. మహిళా సంక్షేమం కోసం మహాలక్ష్మీ, గ్యాస్ సబ్సిడీ, పెన్షనర్లకు,కుల వృత్తులకు పెన్షన్ మార్చి నెల నుంచి 3016 సంవత్సరానికి 500లు పెంచుతూ ఐదేళ్లల్లో 5వేల రూపాయలు, వికలాంగులకు 6వేల వరకు పెంచడం దేశానికే మార్గదర్శకంగా ఉందన్నారు. అగ్రవర్ణాల్లోని పేద పిల్లలకు కూడా రెసిడెన్షియస్ స్కూళ్లు పెట్టాలనుకోవడం మంచి నిర్ణయం అన్నారు. అసైన్డ్ ల్యాండ్ పట్టాదారులకు సంపూర్ణమైన హక్కులు కల్పించాలని ఆలోచనతో ఉన్నారని చెప్పారు. మైనార్టీల సంక్షేమాన్ని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లాలనే యోచనతో ముఖ్యమంత్రి ముందుకెళ్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలి

- తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, అక్టోబర్16(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ను ఆశీర్వదించి మూడో సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని, అందుకు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్మకారుడు, పార్టీ సీనియర్ నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చిట్యాల పట్టణానికి చెందిన 3మలిదశ తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. నకిరేకల్ నియోజకవర్గ%శీ% లోని తెలంగాణ ఉద్యమ కారులకు, పార్టీ సీనియర్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ ఆకాంక్షలను నేరవేరుస్తున్న నాయకుడిగా, దేశం లోనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న నేత ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో కూడా ప్రజలకు ఆమోదయోగ్యంగ ఉందన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ జిల్లాలో 12 ఎమ్మెల్యే స్థానాలు భారీ మెజార్టీ గెలుస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో నకిరేకల్ నియోజకవర్గంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన మనసు చంపుకొని పనిచేస్తున్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని, శాంతిని కోరుకుంటారన్నారు. సౌమ్యుడి గా, నకిరేకల్ నియోజకవర్గం ను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్న చిరుమర్తి లింగయ్య ను ప్రజలు ఆదరిస్తారని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో త్వరలో ప్రత్యేక ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారులు పార్టీ సీనియర్ పాత నాయకులు అందరు పాల్గొంటారని, అందరు బీఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా ఉంటారన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇస్తున్నారు



- బీజేపీ పార్టీ నియోజకవర్గ నాయకులకు మార్గ నిర్దేశం చేసిన బూర నర్సయ్య గౌడ్

**చిట్యాల, అక్టోబర్ 16(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి నకరేకల్ నియోజకవర్గం బూత్ స్థాయి ఆపై నాయకుల సమ్మేళనం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా వచ్చి నియోజకవర్గ నాయకులకు మార్గ నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇస్తున్నారు. బిజెపి మాత్రం ఇచ్చేది చేసేది మాత్రమే హామీ ఇస్తుందని చెప్పారు. మోడీ మీద ప్రజలకు నమ్మకం ఉన్నది అని తెలిపారు. రేషన్ బియ్యం, టీకాలు, టాయిలెట్లు, ఎరువుల సబ్సిడీ ఈ విధంగా ఎన్నో పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్చార్జి కపిలవాయి దిలీప్ కుమార్ పాల్గొని నకరికల్లు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా గెలువ బోతుందని, నియోజకవర్గంలో బిజెపి పార్టీ బిఆర్ఎస్, కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయమని తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేపూరి రవీందర్, భువనగిరి పార్లమెంటు కన్వీనర్ లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగొని అనిత, నియోజకవర్గం మాధురి ప్రభాకర్ రావు,సీనియర్ సిటిజన్ కన్వీనర్ డాక్టర్ పాల్వాయి భాస్కర్ రావు, జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ ,దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ గౌడ్, కూరెళ్ల శ్రీను, రాచకొండ గోపి, పల్స శ్రీను, కొరివి శంకర్, పబ్బు వెంకన్న, యానల శ్రీనివాస్ రెడ్డి, తాటిపాముల శివకృష్ణ, నియోజక వర్గంలో శక్తి కేంద్ర ఇంఛార్జి లు, బూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయ గోపుర శిఖర ప్రతిష్ట పూజకు హాజరైన రాజగోపాల్‌రెడ్డి

- మునుగోడు నియోజకవర్గ ప్రజల కోసమే నా జీవితం అంకితం రాజగోపాల్ రెడ్డి
- నాంపల్లి రెవెన్యూ డివిజన్ కోసం నా మద్దతు రాజగోపాల్ రెడ్డి



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం రేవెల్లి గ్రామంలో కనకదుర్గ అమ్మవారి ఆలయ గోపురం శిఖర ప్రతిష్ట పూజా కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం పాల్గొన్న మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ప్రజల ప్రేమ అభిమానం పై బిజెపి పార్టీ ద్వార ప్రజల సేవ చేయడం కోసం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రఘుపతి రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూల వెంకటయ్య బిజెపి పార్టీ మండల నాయకులు పెద్దిరెడ్డి రాజు, కార్యకర్తలు రాములు, కృష్ణయ్య ,మల్లయ్య, సంజీవ, శ్రీనివాస్ ,కొండయ్య ,అశోకు, సైదులు ,యాదయ్య, మల్లికార్జున, పాల్గొన్నారు.

## తక్కళ్ళపల్లిలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



**చింతపల్లి అక్టోబర్ 16 (మనం న్యూస్):** దేవి నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని చింతపల్లి మండలం తక్కల్లపల్లి గ్రామంలో భక్తులు అంగరంగభవంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఆధ్యాత్మికత చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం సత్తమ్మ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల నిర్వహణ అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ మేతరి శోభారాణి ఏసు, జగదీష్, జగన్, అర్చకులు బ్రహ్మశ్రీ వైద్యుల రవీంద్రనాథ్ శర్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా దండు లింగస్వామి ఎన్నిక



**మునుగోడు అక్టోబర్ 16(మనం న్యూస్)** మునుగోడు మండల%శీ% కోరటికల్ గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ శాఖ ఎన్నిక సోమవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దండు లింగస్వామిని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అటు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. తన ఎన్నిక సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరితో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పోలగొని సత్యం,కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సైదులు,మందుల అంజయ్య,బొల్లం శ్రీను అయిత రాజు పెద్దలు,బొల్లం యాదగిరి,అయితగోని నగేష్, అద్దంకి యాదయ్య, దండు నరసింహ, నాగేందర్, బొల్లం వెంకన్న, విక్రమ్. తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు చింతలపాలెం మండలంలో మరొక షాక్



**చింతలపాలెం మండలం అక్టోబర్ 16 (మనం న్యూస్):-** చింతలపాలెం మండలం శోభనాద్రి గూడెం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ దేశినేని హైమావతి రామారావు వారి అనుచరులు నాయకులు బండి నాగేశ్వరరావు ఆకారపు బ్రహ్మయ్య కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఇట్టి కార్యక్రమంలో చింతలపాలెం మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, శోభనాద్రి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# జన సైనికుడై వస్తున్నా..

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నా.
- నా గుర్తు సింహం గుర్తు.
- ఆశీర్వదించండి,అసెంబ్లీకి పంపండి
- వాల్లు వంధల కోట్లతో వస్తున్నారు.
- అనేక అవమానాలు ఎదుర్కొన్నా
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నల్గొండ – అక్టోబర్ 16( మనం న్యూస్ ) బిఆర్ఎస్ పార్టీ కి దూరం ఐన పిల్లి రామరాజు యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు.సోమవారం నల్లగొండ పట్టణంలో పిల్లి రామరాజు యాదవ్ తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన నాటి నుంచి పార్టీ ఏ పిలుపునిచ్చిన అందుకొని నాకు కర్తవ్యాన్ని నిర్వర్తించినాను అన్నారు. 20 ఏళ్ల కాంగ్రెస్ కంచుకోటైన నల్లగొండ నియోజకవర్గం లో బద్దలుకొట్టి టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశామని గుర్తు చేశారు. భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత కష్టకాలంలో తనకు అండగా ఉన్న వారందరిని మర్చిపోయి అధికార దాహంతో నాలాంటి ఎంతో మందిని దూరం చేసుకున్నాడు అన్నారు.ఎన్నో కష్టాలు,ఎన్నో ఇబ్బందులు సృష్టించినా,ఎదురైనా కూడా బరించి పార్టీ కోసం నిలబడాలనుకు న్నామన్నారు. కానీ ఆత్మగౌరవం మీదనే దెబ్బకొట్టి, అవమానాలు, ఇబ్బందులు సృష్ఠించారన్నారు. ఎమ్మెల్యే,ఆయన అనుచరుల వేధింపులు బరించలేక వారి నుండి దూరమై ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవ డానికి సంవత్సర కాలంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు దగ్గర ఐనాను అన్నారు.ప్రజలు



నా సేవను,మంచితనాన్ని చూసి ఎమ్మెల్యే గా పోటి చేయాలని నిర్ణయించినారన్నారు.ప్రజాశీస్సులతో నేడు నేను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై పోటి చేయబోతున్నట్లు ప్రకటించారు. స్వాతంత్రద్యోమ నాయకులు సుబాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై కంకణబద్ధుడై ముంధుకు సాగుతానన్నారు. జన సైనికుడు మీ ముందుకు వస్తున్నా అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదల సహకారంతో ముందుకు సాగుతానన్నారు. పథకం ప్రకారం ప్రతి గడపకు చేరుకుంటానన్నారు. డబ్బు మధంతో కోమటిరెడ్డి, భూపాల్ రెడ్డి రాజకీయాలు ఏలాగైనా శాసించవచ్చని కళలుగంటు న్నారు. ఆ కళలు కలగానే మిగిలిపోతాయన్నారు. వాల్లకు వంధల కోట్లు ఉండవచ్చు,కాని నాకు ప్రజాశీస్సులు ఉన్నవి,ప్రజలు మార్పు కోరుకుంటు న్నరు, వారి ఆశీస్సులతో నల్లగొండ నియోజకవర్గంలో మార్పు తథ్యమన్న సంగతి గుర్తురెగాలి అన్నారు. ప్రజాసేవకే అంకితం అవ్వడానికి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ప్రకటించరు.

## హనుమాన్ శక్తి జాగరణ సమితి మండలం నూతన కమిటీ ఎన్నిక



**మనం న్యూస్ నాంపల్లి:**హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి మండల నూతన కమిటీకి ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డి యాదయ్య గురుస్వామి గౌరవ అధ్యక్షులు పల్లె సాయిలు గురుస్వామి పాల్గొని హనుమాన్ జాగరణ శక్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల అధ్యక్షునిగా కర్నాటి గోవర్ధన్ ఉపాధ్యక్షులుగా సాగర్ల యాదగిరి కొండపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శిగా జంపాల ఆంజనేయులు కోశాధికారిగా ఉగ్గపల్లి శ్రీను ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు హనుమాన్ శక్తి జాగరణ సమితి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు ప్రధాన కార్యదర్శి చంద్ర గురుస్వామి మునుగోడు ఉపాధ్యక్షులు గోపాల గురుస్వామి జల్లల సత్యనారాయణ వంగ విజయ్ బలుగూరి కరుణాకర్ అబ్బన బోయిన వెంకటయ్య బాలసుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం..!

### ప్రత్యేక పూజలతో ప్రచారం షురూ..!



**మిర్యాలగూడ అక్టోబర్ 16 (మనం న్యూస్):** మిర్యాలగూడ నియోజక వర్గంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా గడిచిన పదేళు ్లగా కృషి చేశామని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. సోమవారం వేములపల్లి మండలం ఆమనగల్లు పార్వతీ రామలింగేశ్వర స్వామి, మిర్యాలగూడ పరిధిలోని అవంతీపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాలకు కుటుంబ సమేతంగా చేరుకొని ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం షురూ చేసింన్రు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఆమనగల్లులో రూ. 6.48 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలకు రూ. 44.68 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అదే విధంగా రావులపెంట రూ. 13.35 కోట్లతో డెవలప్మెంట్ పనులు, స్కీం లకు రూ. 35.26 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు తనను ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, పేరాల గుర్వా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు

**చింతపల్లి అక్టోబర్ 16 (, మనం న్యూస్):** ఎస్బిఐ ఖాతాదారులు గత రెండు రోజులుగా తమ ఎకౌంట్లో ఉండే నగదును ఫోన్ పే గూగుల్ పే ద్వారా బదిలీ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో యూపీఐ డబ్బులు ఫేల్ కావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం కారణంగా మూడు రోజులుగా లావాదేవీలు నిర్వహించకపోవడం వల్ల తమ వ్యాపార, సంబంధించి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా బిఆర్ఎస్ మేనిఫెస్టో:ఎమ్మెల్యే భాస్కరరావు



**వేములపల్లి అక్టోబర్ 16( మనం న్యూస్):** సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోని రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు.గత పాలకుల హయాంలో తెలంగాణ రాష్ట్రం వెనుకబడిపోయిందని బిఆర్ఎస్ పాలనలో తెలంగాణలోని ప్రతి ఒక్క వర్గం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రూపొందించిన సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించినట్లయితే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీపీ నామిరెడ్డి రవీనా కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేరాల కృపాకర్ రావు, సర్పంచులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్,చెరుకుపల్లి కృష్ణవేణి, అంకెపాక రాజు, అని రెడ్డి నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, సాయిని సైదులు, ఎంపీటీసీలు మేక లలిత రవి, నంద్యాల శ్రీరామ్ రెడ్డి,నాయకులు పేరాల గురువారావు, పోశయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేక దేవరాజ్, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకన్న, పేరాల రమేష్, వెంకట్ నారాయణ, పిట్టల సైదులు, మద్దెబోయిన శీను,గంట సైదులు, తరి సైదులు, తరిగొప్పుల వెంకటేశ్వర్లు, శీలం జగన్, మజ్జిగ శ్యామ, పిండి సతీష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి, వేముల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**చిట్యాల, అక్టోబర్ 16(మనం న్యూస్ ):** నార్కట్ పల్లి సమీపంలోని వివేరా హోటల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం. వీరి సమక్షంలో నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వివిధ పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, యంపిటిసిలు, సుమారు 500 వందల మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక. పార్టీలో చేరిన వారిలో చిట్యాల మండలం నుండి మాజీ యం.పి.పి, చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, మాజి మండల పార్టీ అధ్యక్షులు కాటం వెంకటేష్ , తాళ్లవెల్లంల సర్పంచ్ యంపిటిసి జనగాం రవీందర్ గౌడ్, వడ్డేపల్లి లక్ష్మయ్య , వెంబాయి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, పేరేపల్లి సర్పంచ్, ఉద్యమ నాయకులు, మాజీ సర్పంచులు, దేవాలయ కమిటీ చైర్మన్, వార్డు మెంబర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు చేరారు. నార్కెట్పల్లి నుండి మాండ్ర సర్పంచ్, యం యెడవల్లి సర్పంచ్, చిన్నతుమ్మలగూడెం సర్పంచ్, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, నాయకులు చేరారు. రామన్నపేట మండలం నుండి రామన్నపేట పట్టణ సర్పంచ్, దుబ్బాక యంపిటిసి, సింగల్ విండో డైరెక్టర్, వివిధ గ్రామాల వార్డుల మెంబర్లు,నాయకులు చేరారు.

## రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి..!

- బూత్ స్థాయిలో బలోపేతం..!
- బీజేపీ రాష్ట్ర నేతలు వెంకట రామయ్య, శ్రీనివాస రావు

**మిర్యాలగూడ అక్టోబర్ 16 (మనం న్యూస్) :** రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, కె. వెంకటరామయ్య అన్నారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్ లో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బాణావత్ రతన్ సింగ్ నాయక్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్ లతో ఎన్నికల సన్నాహక మీటింగ్ ఏర్పాటు చేసింన్రు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన చేయనున్న స్కీం ల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం సాగిస్తున్న అభివృద్ధి పనులే బీజేపీని గెలిపిస్తాయన్నారు. పార్టీ శ్రేణులు బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కొండేటి సరిత, సీతారాం రెడ్డి, వెంకట్ రెడ్డి, జానకి రాంరెడ్డి, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి, సాంబయ్య, విద్యా సాగర్, మహేష్ తదితరులున్నారు.

# స్వామి వారి స్వాతి నక్షత్రం రోజునే ప్రచారం ప్రారంభించిన బీర్ల ఐలయ్య

## • యాదగిరిగుట్ట పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభం చేసిన బీర్ల ఐలయ్య






**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 (మనం న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని స్వామి వారి పాదాల వద్ద నూతన ఫార్చునర్ వాహనానికి,నూతన ప్రచార రథానికి పూజలు నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం యాదగిరిగుట్ట కొండ కింద పూజల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బీర్ల ఐలయ్య ప్రారంభించారు. యాదగిరిగుట్ట స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. అనంతరం సైదాపూర్ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొమ్మలరామారం మండలం పెద్ద పర్వతాపూర్ గ్రామంలో ప్రచారం ప్రారంభించారు. రెండు రోజులపాటు బొమ్మలరామారం మండలంలో బీర్ల ఐలయ్య ప్రచారం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధానం తరం ఆర్ గ్యారంటీ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీర్ల ఐలయ్య గెలుపు కోసం 6 గ్యారంటీ పథకాల కరపత్రంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి కౌన్సిలర్ ముకర్ల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ సుడిగు జీవన్ రెడ్డి గుండు నరసింహ బాల్ రెడ్డి ముకర్ల వెంకటేష్, నంద వెంకటేష్ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, అక్టోబర్ 16,(మనం న్యూస్):** కేసిఆర్ చేతుల మీదుగా నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా బీఫామ్ అందుకొని వచ్చిన చిరుమర్తి లింగయ్యకు నకిరేకల్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిరుమర్తి లింగయ్య నకిరేకల్ పట్టణ కేంద్రంలోని కనకదుర్గ దేవాలయం మరియు శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంఛార్జి బడుగుల లింగయ్య యాదవ్,నకిరేకల్ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు,జెడ్పిటిసి, ఎంపిటిసిలు,సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# లికేటీఆర్ పై మండిపడ్డ బిఎస్పి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని



**నకిరేకల్, అక్టోబర్ 16,(మనం న్యూస్):** తెలంగాణాలో కలకలం సృష్టించిన ప్రవళిక ఆత్మహత్యపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై బిఎస్పి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని మండిపడ్డారు. అనంతరం వారు మాట్లాడుతూ...ప్రవళిక అసలు గ్రూప్స్ కు అప్లై చేసుకోలేదన్న కేటీఆర్ ఆమె గ్రూప్స్ 1,2,3,4 అప్లై చేసుకున్న ఆధారాలను చూసి మాట్లాడాలని అన్నారు. మంత్రి కేటీఆర్ ఒక ఉన్నతమైన పదవిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడినారని అన్నారు. నెల రోజులలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న వేళ నిరుద్యోగుల ఓట్ల కోసం నిరుద్యోగుల చూపు మళ్ళించడానికి ఇలా మాట్లాడారని అన్నారు. ఓట్ల కోసం ఇంత దిగజారడం ఒక బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రవళిక వ్యక్తిగతమైన చాటు బయట పెట్టడం ఎంతవరకు సమంజమని అన్నారు. గవర్నర్ తమిళ సై చేసిన వ్యాఖ్యలపై నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్స్ స్పందిస్తుంది, కల్వకుంట్ల కవిత పై చేసిన వ్యాఖ్యలకు స్టేట్ కమిషన్ ఫర్ ఉమెన్స్ స్పందిస్తుంది. అదే ఒక సామాన్యురాలు ప్రవళిక మీద ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పోలీసు యంత్రాంగం మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఇది కేవలం రాజకీయం చేయడం ఎలక్షన్ టైం లో మాకు ఎలాంటి హాని జరగకూడదంటే ఇలాంటి విషయం పక్కదో పట్టించాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగుల జీవితాలతో చెలగటం ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు గద్దపాటి రమేష్, మునుగోటి సత్తయ్య, శేఖర్, యోగి, కృష్ణ, జగపతి ,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



**వలిగొండ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ పటిష్టతకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు కల్లూరు నవీన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండల తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో పార్టీ పటిష్టం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని గ్రామ కమిటీలు అలాగే బూత్ కమిటీలన్నీ 25వ తేదీ లోపు పూర్తి చేసి సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అదేవిధంగా పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి పార్టీ పునర్వైభవానికి కృషి చేయాలని, పార్టీ మారిన వారిని తెలుగుదేశం పార్టీ అభిమానులను సానుభూతిపరులను తిరిగి సొంతగూటికి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాపురం శ్రీనివాస్ గౌడ్, విశ్వరూప చారి, బొడ్డు శంకర్, గుంటి నరేంద్రబాబు, రచ్చ వెంకటేశం, మీసాల మల్లయ్య సిర్పంగి నరసింహ, మీసాల యాదయ్య, వేల్పుల నరసయ్య, ఎండి సుల్తాన్, పల్స మల్లేశం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల పార్థివ దేహాలకు పూలమాలతో నివాళులర్పించిన నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం పసునూరు గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు మెరెడ్డి ప్రకాష్ సతీమణి మాజీ ఎంపీటీసీ మేరెడ్డి అల్యమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. అదే విధంగా నెల్వలపల్లి గ్రామానికి చెందిన బూరుగు మల్లయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న లినాంపల్లి జెడ్పీటీసీ ఏవి రెడ్డి మృతుల పార్థివ దేహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించీ ,మనోధైర్యం కల్పించారు. వారి వెంట ఈ కార్యక్రమంలో మండల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్ , ఎంపీటీసీ సరిత కిరణ్ , మండల్ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే జానీ, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల నరేష్ ,పసునూరు మాజీ సర్పంచ్ ఎస్ రాములు, సీనియర్ నాయకులు ధనుంజయ చారి , నరసింహ చారి, నాగార్జున చారి, సైదిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సందీప్, అన్వర్, శివ ,ఆర్ అంజి, జి శివ, భాస్కర్ ,విజేందర్, కార్తీక్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు....

# కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో ప్రజల్ని మోసం చేసే గారడి మేనిఫెస్టో




**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు,విద్యార్థులను నిట్ట నిలువును మోసం చేసిన బిఆర్ఎస్ ను ఎన్నికలలో ఓడించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని మండల కౌన్సిల్ సమావేశం భాషబోయిన మల్లేశం అధ్యక్ష తన సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా భర్తీ చేస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలాగే 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతి 3116 రూపాయలు ప్రకటించి నాలుగేళ్లు గడిచినా వాటిని అమలు చేయలేదని, యువతను మోసం చేసిందని అన్నారు. 6,753 కోట్లు విద్యార్థి బోధన రుసుము, ఉపకార వేతనాల బకాయిలను విడుదల చేయకుండా అలసత్యం వహిస్తున్నారని అన్నారు. ఈ పరిణామాలను యువత నిశితంగా పరిశీలన చేయాలని అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ప్రశ్న పత్రాల లీకేజీలు సర్వసాధారణంగా మారిందని, నిరుద్యోగుల జీవితాలను అంధకారం లోకి నెట్టివేసిందని, విద్యారంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో వల్ల పేద ప్రజలకు ఉపయోగం లేదని అన్నారు. ఈనెల 29,30 తేదీలలో హైదరాబాదులో తేరాపంత్ భవన్ లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి జల్ది రాములు, ఏఐవైఇ మండల ప్రధాన కార్యదర్శి ఎండి నయీమ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బి ఫామ్ అందుకుంటున్న గొంగిడి సునీత మహేందర్



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 (మనం న్యూస్)** ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి బీఫామ్ అందించారు. సోమవారం ప్రగతిభవన్ లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఆలేరు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడి ముఖ్యమంత్రి కేసీఆర్ కు విశ్వాసం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొంది 2014 ,2018 ఎన్నికల్లో రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ నుండి ఆలేరు నియోజకవర్గంలోగెలుపొంది ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతులుగాంచిన గొంగిడి సునీతకు మూడవసారి ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజల విశ్వాసంతో మూడవసారి గెలిపే ధ్యేయంగా గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఇప్పటికే ప్రచారంలో ముందున్నారు.

# వెంబావి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**చిట్యాల, అక్టోబర్ 16(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వెంబావి గ్రామంలో జాతీయ శ్రవణ, భాషణ దివ్యాంగుల సంస్థ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వెంబావి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, తాళ్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి 40 మందికి వినికిడి సమస్య ఉన్నట్లు గుర్తించారు. వీరిని సికింద్రాబాద్ ఆస్పత్రికి రావాలని సూచించారు. ఫిజియోథెరపీ అవసరమైన వారికి ఇంటి వద్ద చేసుకునేలా పద్ధతులను తెలియపరిచారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, తాళ్ళ వెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, డా. కే శ్రీదేవి, డా. నరేష్, మండల వైద్యాధికారి కిరణ్ కుమార్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- రౌడీ కార్యకలాపాలకు పాల్పడుతున్న 12 మంది పై
- కేసులు నమోదు
- జిల్లా యస్ పి కె.అపూర్వ రావు

**నల్గొండ- అక్టోబర్ 16 (మనం న్యూస్)** శాంతిభద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అపూర్వరావు హెచ్చరించారు.సోమవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఈనెల 15వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వర్గాలు పరస్పరం ఒకరి పై ఒకరు దాడులు చేసుకోవడం జరిగింది. ఇట్టి సంఘటనల పై రెండు వర్గాలపై హత్యాయత్నం, అక్రమ సమావేశం,ఆయుదాల చట్టం క్రింద కఠినమైన సెక్షన్ లతో కేసులు నమోదు చేయడం జరిగింది.

కేసు పూర్వాపరాలు–

షేక్ హసనుద్దిన్ ఏ హస్ను తండ్రి సర్దార్ అలీ కొన్ని రోజుల క్రితం దుబాయ్ మరియు కతార్ వెళ్లి వచ్చిన అనుభవం తో ఏజెంట్ గా మారి ఇక్కడ నుండి ఎవరైనా కతార్ కానీ దుబాయ్ కి వెళ్ళే వారి నుండి డబ్బులు తీసుకొని వీసా ఇప్పియ్యడం అక్కడికి పంపే కార్యక్రమాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో మాన్యంచెల్కకి చెందిన ముదసిర్ అమ్మద్ ఏ అబ్దుల్లా వద్ద 1,10,000/- రూపాయలు తీసుకొని కతార్ పంపుటకు ఒప్పందం కుదుర్చుకుని వీసా ఏర్పాటు చేస్తాడు. తరువాత కరోనా సమయం లో లాక్ డౌన్ ఉన్న క్రమంలో అతని వీసా గడువు కాలం అయిపోవడంతో ముసిదర్ హమ్మద్ తన డబ్బులు తిరిగి ఇవ్వాలని షేక్ హాసనుద్దిన్ ను పలు మార్లు అడుగుతుండగా ఇవ్వక పోవడంతో ముదాశిర్ అమ్మద్ తన స్నేహితుడు పిడి ఆక్ట్ పైన గతంలో జైలు కి వెళ్ళివచ్చిన పాత రౌడీ షీటర్ షేక్ చాంద్ కి విషయం చెప్పిగా షేక్ చాంద్, షేక్ హసనుద్దిన్ ను డబ్బులు ఇవ్వమని పలు మార్లు బెదిరిస్తాడు. ఈ విషయంలో నిన్న ఫోన్ చేసి చర్చించుకుందాము అని చెప్పి షేక్ హస్నుద్దీన్ ఏ హస్ను వర్గం మరియు షేక్ చాంద్ వర్గం డబ్బుల విషయంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ చౌరస్తా వద్ద కు వచ్చి పరస్పరం ఒకరిపై ఒకరు మారణాయూదాలతో దాడులు చేసుకోవడం జరిగింది.ఇట్టి సంఘటనలో ఇరు వర్గాల వారు గాయపరుచుకోవడము జరిగింది.ఈ సమాచారం వచ్చిన వెంటనే పట్టణ పోలీసులు తక్షణమే స్పందించి యెటువంటి ప్రాణాపాయం లేకుండా ఇరు వర్గాలను చెదరగొట్టడం జరిగింది.వెంటనే కేసు నమోదు చేసి ఈ రోజు ఈ క్రింద తెలిపిన నిందితులను రెండు కేసులలో అరెస్ట్ చేసి రిమాండ్ కితరలించడం జరిగింది.

రెండు కేసులలో నేరస్తుల పై అక్రమ సమావేశం, హత్యాయత్నం, ,ఆయుదాల చట్టం క్రింద కఠినమైన సెక్షన్ లతో కేసులు నమోదు చేయడం జరిగింది.

1 Cr No.315/2023 లోని నిందితుల వివరాలు

A-1 షేక్ హస్నుద్దీన్ ఏ హస్ను s/o సర్దార్ అలీ వయస్సు 33 సంవత్సరాలు కులం ముస్లిం Occ. డ్రైవర్ r/o H. నం. 4-7-1043, రెహమాన్‌బాగ్, నల్గొండ.

A-2 ఖాజా సమీయుద్దీన్ ఏ నదీమ్ s/o ఖాజా షర్ఫుద్దీన్ వయస్సు 32 సంవత్సరాలు కులం ముస్లిం Occ. ప్రకాశం బజార్‌లో వస్త్ర వ్యాపారం, నల్గొండ r/o స్టార్ ఫంక్షన్ హాల్ సమీపంలో, పాత నగరం, నల్గొండ.

A-3 మొహమ్మద్ ఫురా?న్ అలీ S/O Mohd. అబ్బాస్ అలీ వయస్సు 32 సంవత్సరాలు కుల ముస్లిం Occ.రియల్ ఎస్టేట్ వ్యాపారం r/o శంషునగర్, BTS, నల్గొండ.

A-4 సయ్యద్ నిజాముద్దీన్ ఏ కుసురు s/o సయ్యద్ జకీయుద్దీన్ వయస్సు 34 సంవత్సరాలు కులం ముస్లిం %ాఎ%. ఐస్ క్రీమ్ వ్యాపారం రెహమాన్ బాగ్, నల్గొండ.

A-5 జావీద్ మరియు A-6 షాహబాజ్ పరారీలో ఉన్నారు.

2 Cr No.316 /2023 లోని నిందితుల వివరాలు

A-1 షేక్ అబ్దుల్లా ఏ చాంద్ S/o అబ్దుల్ అజీజ్, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ముస్లిం, Occ: అంబులెన్స్ వ్యాపారం, R/o మన్యంచెల్క, నల్గొండ పట్టణం.

A-2 షేక్ షోయిబ్ s/o మహమ్మద్, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ముస్లిం, Occ.: మస్జిద్ మౌజాన్, R/o ప్యారసాబాగ్, ప్రకాశం బజార్, నల్గొండ పట్టణం.

A-3 మహమ్మద్ మన్నన్ ఏ మునీరుద్దీన్ s/o జమాలుద్దీన్, వయస్సు: 29 సంవత్స రాలు, కులం: ముస్లిం, Occ: వ్యాపారం, R/o రహమత్ నగర్, మిర్యాల్‌గూడ రోడ్, నల్గొండ.

A-4 సయ్యద్ హబీబ్ s/o సయ్యద్ షర్ఫుద్దీన్, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ముస్లిం, Occ: ఫైర్ బ్రిగేడియర్ (ఫైర్ సేఫ్టీ ఇన్స్ట్రుమెంట్ రిపేర్) R/o మీర్ బాగ్ కాలనీ, హైదరాబాద్ రోడ్, నల్గొండ పట్టణం.

A-5 అజీమ్ మరియు s/o -6 ఇర్ఫాన్ పరారీలో ఉన్నారు.

-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠిన చర్యలు జిల్లా యస్ పి-

జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పుటకు పోలీస్ వ్యవస్థ పటిష్ఠంగా పని చేస్తుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవ్వరయినను ఉపేక్షించబోమని, వారి పట్ల కఠినంగ వ్యవహరించడం జరుగుతుంది. అవసరమైతే పిడి ఆక్ట్ నమోదు చేసి జైలుకి పంపడం జరుగుతుందని జిల్లా యస్ పి గారు హెచ్చరించారు.

# ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలయ్య నీ చిట్టా విప్పుతానని త్వరలో నీవు చేసిన రియల్ ఎస్టేట్ దందా గురించి ప్రజలకు వివరిస్తామని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గతంలో పాలించిన ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలను గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలకు అందించారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గత ప్రభుత్వాలకు తెలంగాణ ప్రభుత్వానికి తేడా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మిట్ట వెంకటయ్య ఎరుకల హేమేందర్ గౌడ్ కాటంరాజు కర్రే కాల్నే ఐలయ్య కౌడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుములకు కళారత్న జాతీయ పురస్కారం

## ఈనెల 18న ఢిల్లీలో అవార్డును అందుకోనున్న చినుముల బాల్ రెడ్డి



**నల్గొండ -అక్టోబర్ 15 (మనం న్యూస్)** నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయులు,పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డిని లికళారత్నలి జాతీయ పురస్కారం వరించింది.గ్లోబల్ క్రియేటీవ్ ఆర్ట్స్ అకాడమి-అమెరికా,ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా,అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక,మహారాష్ట్ర తెలుగు అసోసియేషన్,తమిళనాడు తెలుగు అసోసియేషన్ ,పాండిచ్చేరి తెలుగు అసోసియేషన్,ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో అక్టోబర్ 18 న ఢిల్లీ తెలుగు కళా దర్బార్ పేరునా నిర్వహించే సాహితీ సమ్మాన్ - ప్రతిభా పురస్కార్ - కళారత్న - జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో చిలుములను 10116 రూపాయలు నగదు,శాలువా, జ్ఞాపిక, ప్రశాంస పత్రంతో ఘనంగా సన్మానించనున్నట్లు నిర్వహకులు డా.అశోక్ కంటె,డా.గూటం స్వామి తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా యస్.కె.రహమాన్ IRS ప్రధాన కమీషనర్, కస్టమ్స్, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ గారు మరియు దక్షణ భారత సాహితీ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల కవులు,కళాకారులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు బాల్ రెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు.

# బీర్ల ఐలయ్యను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తారు

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య సతీమణి అనిత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీర్ల ఐలయ్య కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని బీర్ల ఐలయ్యని గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని బీర్ల ఐలయ్య సతీమణి అన్నారు. యాదగిరిగుట్టలో సోమవారం యాదగిరి పల్లి ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు కుంకుమ బొట్టు పెడుతూ ఆలేరు ప్రజల సేవకై, అభివృద్ధికై ఆశీర్వదించాలని బిర్లా అనిత కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలవడం ద్వారానే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం జరుగుతుందని. ఆలేరు ప్రజల సేవ కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్,గుండు జ్యోతి, నీలం పద్మ, గుండు పారిజాత, బిట్టు మంజుల, గుర్ల నరేష్, బూడిద భాస్కర్,బూడిద శ్రీను,అకుల గణేష్, బరిగే రామచందర్, సలాం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా నీటమునిగి యువకుడి మృతి



**బీబీనగర్: అక్టోబర్16, (మనం న్యూస్):** స్నేహితుడితో కలిసి ఓ యువకుడు చెరువులో ఈత కొడుతూ అనుమానాస్పదంగా నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై యుగెందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి గ్రామానికి చెందిన వానరాసి తరుణ్ చారి (24) వృత్తి రీత్యా కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం కావడంతో తన స్నేహితుడు నితిన్ తో కలిసి సరదాగా గడిపేందుకు మృతుడి కారులో బీబీనగర్ పెద్ద చెరువు వద్దకు వచ్చారు. ఈత కొట్టేందుకు ఇద్దరు కలిసి చెరువులోకి దిగారు. ఈత కొడుతున్న క్రమంలో మృతుడు తరుణ్ అనుమానాస్పదంగా మృతి చెందాడని ప్రత్యక్ష సాక్షి నితిన్ తెలిపినట్లు ఎస్సై తెలిపారు. ఈత వచ్చిన తన కుమారుడు ఎలా నీట మునిగి మృతి చెందుతాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి తండ్రి గోవిందాచారి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సీఎం కెసిఆర్ అశ్వీరాద సభలో అపశ్రుతి గుండె పోటుతో బిఆర్ఎస్ కార్యకర్త మృతి

**భువనగిరి, అక్టోబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభలో అపశృతి చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభా ప్రాంగణం ఏర్పాటు చేశారు. సభకు హాజరైన కార్యకర్త హఠాత్తుగా సభా స్థలంకు రాగానే సౌండ్ సిస్టం తో వచ్చిన శబ్దం కారణంగా సొమ్మసిల్లి పడిపోయాడు. అక్కడే ఉన్న కొందరు కార్యకర్తలు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటు కారణమై ఉండవచ్చని వైద్యులు తెలిపారు. మృతుడు పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన సత్తయ్య గా గుర్తింపు.

# చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలి

## త్వరగా బెయిల్ రావాలి...స్వామివారికి టిడిపి శ్రేణులు ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 16 (మనం న్యూస్)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని త్వరగా బెయిలు రావాలని యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూజలు చేశారు. సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఆలేరు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ చేసి సింహద్వారం వద్ద పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా రేగు బాల నరసయ్య మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుని ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ అక్రమంగా అరెస్టు చేసి 38 రోజులు జైల్లో వేయడం కాకుండా వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ డాక్టర్లు ఇచ్చినటువంటి నివేదికను వక్రీకరించి చెప్పించడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీని అనగదొక్కాలని చంద్రబాబు నాయుడు అణచివేయాలని జగన్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడుకి ఏమైనా జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ ప్రెసిడెంట్ మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ తుర్కపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ గుండా భాస్కర్ బొమ్మలరామారం మండల పార్టీ ప్రెసిడెంట్ చాగంటి బాల నరసింహ మోటకొండూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్ గుండాల మండల పార్టీ అధ్యక్షుడు పోలాసు వెంకన్న రాజపేట మండల పార్టీ కన్వీనర్ శీలం శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ ఎడపల్లి సత్తయ్య కోలా వెంకటేష్ ఒద్దిగల బిక్షపతి సీస మహేష్ గౌడ్ బండకింద కృష్ణ మంగపతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్యకు అండగా నిలిచిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన గట్టు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారి కుటుంబాన్ని సోమవారం కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పరామర్శించి 5000వేల

## పోలీసుల తనిఖీలు రూ.170000 పట్టివేత

**చింతపల్లి అక్టోబర్ 16 (మనం న్యూస్):** సాగర్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన రహదారిపై పోలీసుల విస్తృత తనిఖీల్లో నగదు స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ , వింజమూరు చెక్పోస్ట్ సమీపంలో వాహనాలను సోమవారం విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఇద్దరి వ్యక్తుల నుంచి రూ.170000 డబ్బులను ఎలాంటి ఆధారాలు లేకుండా రవాణా చేస్తున్నారు. డబ్బులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బెల్ట్ షాపులపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ చంద్రారెడ్డి, తులసి రామ్, స్వరూప్ సింగ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఛలో భువనగిరి




### సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపు...

**భువనగిరి, అక్టోబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి గ్రామ పెద్దలు , మహిళలు , గ్రామస్తులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని , యాదాద్రి భువనగిరి జిల్లాను ఉద్దేశించి దశ దిశా నిర్దేశం చేయబోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , ఉప సర్పంచ్ నీలా పోశెట్టి గౌడ్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , వార్డు నెంబర్లు , కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్ బిఎల్ఆర్‌కి కేటాయించాలి

**అడవిదేవులపల్లి అక్టోబర్ 16 (మనం న్యూస్)**మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్ బిఎల్ఆర్‌కి కేటాయించాలని అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు తన మనో బావని వ్యక్తం చేసినారు . ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్టు బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు) 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఓటమిపాలై వెళ్లిపోయిన తరువాత మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన వేసుకొని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మిర్యాలగూడ మున్సిపల్



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అగ్రస్థానాన నిలిపినటువంటి బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు తన సామాజిక సేవ ద్వారా ఎంతో దగ్గరయ్యారని కార్యకర్తకు ఎవరికి కష్టమొచ్చిన నేనున్నానంటూ భరోసాని ఇచ్చి వెన్ను తట్టిన నాయకుడని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొట్టమొదట గెలిచే సీటు మిర్యాలగూడ అని అన్నారు అలాంటిది ఈరోజు వామపక్షాలతో పొత్తు పెట్టుకుని టికెట్టు వారికి కేటాయిస్తామంటూ అధిష్టానం చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు అలాంటిదే జరిగితే మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్ బిఎల్ఆర్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు

## విశ్వకర్మలను గుర్తించే పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు

### రాష్ట్ర అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి

**నల్లగొండ - అక్టోబర్ 16 ( మనం న్యూస్ )** రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల జనాభా కలిగిన విశ్వకర్మలను ఇంతకాలం రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయని తెలంగాణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి అన్నారు. ఇకపై విశ్వకర్మలను గుర్తించే పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి అన్ని ప్రధాన పార్టీలు విశ్వకర్మలకు చేసిం ఏదేమీ లేదన్నారు. కేవలం వారిని ఓటు బ్యాంకులానే వాడుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో



విశ్వకర్మల పాత్ర ఎంతో ఉందని ఉద్యమానికి ఆధ్యం పోసిన మొట్టమొ దటి వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్, మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి. మారోజు వీరన్నలాంటి వారు విశ్వబ్రాహ్మణులేనని గుర్తు చేశాడు. శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు ఇప్పటి వరకు రాజకీయంగా ఎలాంటి అవకాశాలు ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. ఏ పార్టీలైతే ఇకపై తమకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి. అభివృద్ధికి సహకరిస్తారో వారికే మద్దతు తెలుపుతామన్నారు. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థులుగా నిలబడి రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు కొల్లోజు వినోద్ కుమార్, గుంటోజు బ్రహ్మాచారి, చొల్లేటి లక్ష్మణాచారి, మహేశ్వరం వెంకటాచారి, రాచకొండ యాదగిరి, కన్నెకంటి సత్యనారాయణ, పోలోజు మధుసూదన్, బైరోజు చంద్రశేఖర్, మురళిచారి, భాస్కరాచారి. శ్రీరాములు, కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.